జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 8 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 5



# జీపీఎస్ పాఠశాలల్లో ఉద్దీపకం-2 వర్క్ బుక్ నిర్వహణ తప్పనిసరిగా పరిశీలించాలి



**ఐటీడీఏ పీవో రాహుల్**

**భద్రాచలం, ఆగస్టు 7,ప్రజాజ్యోతి :** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసే పీజీహెచ్ఎంలు పాఠశాలల్లో ఉన్న జీపీఎస్ పాఠశాలల్లో ఉద్దీపకం –2 వర్క్ బ్బుక్ నిర్వహణ తప్పనిసరిగా పరిశీలించాలని ఐటీడీఏ పీవో రాహుల్ సూచించారు. గురువారం ఐటీడీఏలో మిగతా 2 లో...




# సింగరేణి ఫైల్స్‌లో... అవినీతి ఫోకస్

- ఫారెస్ట్ విభాగం లో అవినీతి మరకలు
- పచ్చదనంతో కాదు.. పచ్చనోట్ల సృష్టి తో సాగిన వైనం
- వన వికాసం అంటూ.. నిధుల దోపిడీ
- అనుమతికి మించి చెట్ల నరికివేతలో చేతివాటం
- విజిల్ బ్లోయర్ సంకేతంతో విచారణ

2 లో..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

పచ్చదనాన్ని పెంచాల్సినవారే.. పచ్చనోట్ల వేటలో పడడంతో.. సింగరేణి ఫారెస్ట్ విభాగం ఫైల్స్ లలో అవినీతి ఫోకస్ పేచ్చరిల్లిందని ప్రచారం సాగుతోంది. సంస్థలో అంతర్గతంగా నిర్వహించే నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, కటింగ్స్, సరఫరా వంటి ప్రక్రియల్లో లక్షల రూపాయల అవినీతి చోటుచే సుకున్నట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. కటింగ్ లెక్కలలో తారుమారు, మొక్కల సంఖ్యలలో మోసాలు, నాణ్యత లోపాలు, బిల్లులలో అబద్ధపు లెక్కలు చూపిస్తూ ఆ విభాగానికి చెందిన కొందరు అధికారులు అవకతవకలు చేసినట్టు బలంగా వినిపిస్తోంది.




## అధికారుల నిర్లక్ష్యానికి...
# శిథిలమైన బస్టాండ్

- ప్రభుత్వాలు మారిన మా బస్టాండ్ పరిస్థితి మారలేదు

**అశ్వాపురం, ప్రజాజ్యోతి:** భద్రాద్రికోత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రం లో ఉన్నా బస్టాండ్ శిదిలమై ఎన్నో ఏండ్లు గడిసిన ప్రయాణికుల కష్టాలు మాత్రం మారలేదు . ఎన్నో సార్లు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన . ఎక్కడ వేసిన గోగగ్గ లి అక్కడే అన్నా పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం లు మారిన మా బస్టాండ్ పరిస్థితి మారలేదు మొర్రో అంటున్న ప్రజలు మండలం లో బస్టాండ్ ఉంటే ప్రజలకు ఆసరా గా ఉండేదని అది ఉన్నా లేన్నటే అని వాపోతున్న ప్రజలు మండలం లో రోడ్లలను వెడల్పు చేయడం తో. రద్దీ, పెరిగి ప్రయాణికులు పెరిగారు. కాని బస్టాండ్ మాత్రం అలానే ఉంది ఎండ, వాన కాలంలో ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులు ఎండలోనే నిరీక్షించాల్సి వస్తుంది. నిత్యావసర వస్తువులు కావాలన్నా, పిల్లలు విద్యాసంస్థలకు వెళ్ళాలన్నా, షాపింగ్ మాల్ కి వెళ్ళాలన్నా, మణుగూరు టౌన్ కి వెళ్ళాలి, మండల కేంద్రం నుంచి మిగతా 2 లో...

# జనమిలిషియా కమాండర్ అరెస్ట్




**చర్ల , ఆగష్టు ం7:(ప్రజాజ్యోతి):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం 3 లక్షల రూపాయల రివార్డుతో ఉన్న జనమిలిషియా కమాండర్ శంకర్ కుర్సామ్ ను పెద్దపాల్ హిరామ్ గుండ మధ్య అడవిలో అరెస్టు చేశారు. చాలా కాలంగా మావోయిస్టు సంస్థలో చురుగ్గా పనిచేస్తున్న ఈ అరెస్టు చేసిన మావోయిస్టు ఈ ప్రాంతంలో అనేక ప్రధాన సంఘటనలలో పాల్గొన్నాడు, అతని అరెస్టుకు పది వేల మిగతా 2 లో...



## విజృంభిస్తున్న...
# వైరల్ ఫీవర్స్...!

- జోరు అందుకుంటున్న డెంగ్యూ, టైఫాయిడ్, వైరల్ ఫీవర్స్...
- రోజురోజుకీ పెరుగుతున్న వైరల్ ఫీవర్ బాధితులు
- కిటకిట లాడుతున్న చర్ల ప్రభుత్వాసుపత్రి
- వనవాసి విద్యార్థులు 12మందికి అస్వస్థత
- జాగ్రత్తలు తీసుకోవాలి అని డాక్టర్స్ సూచన

**చర్ల , ఆగష్టు 07 (ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో వర్షాకాలం మొదలవడంతో మండలంలో వైరల్ ఫీవర్స్ కూడా మెల్లగా జోరందుకుంటున్నాయి. మొన్నటిదాకా మలేరియా మండల వాసులను ఇబ్బంది పెడితే ఇప్పుడు మెల్లగా డెంగు, టైఫాయిడ్ వైరల్ ఫీవర్ జ్వరాలతో చర్ల మండల వాసులు ఇబ్బందులు పడుతున్నారు. మెల్ల మెల్లగా జోరు అందుకుంటున్న వైరల్ ఫీవర్ ల తో చర్ల మండలంలోని ప్రభుత్వా సుపత్రికి రోజురోజుకీ రోగులు పెరుగుతున్నారు. ఈ సందర్భంలో గురువారం చర్ల మండలంలోని వనవాసి కళ్యాణ పరిషత్ కి సంబంధించిన 12 మంది చిన్నారులు వైరల్ ఫీవర్ బారిన పడి అస్వస్థతకు గురి అయి చర్ల సి హెచ్ సి ప్రభుత్వాసుపత్రిలో చేరడం జరిగినది . చర్ల ప్రభుత్వ ఆసుపత్రి సిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సాయి వర్ధన్ వనవాసి చిన్నారులకు పరీక్షలు నిర్వహించి మిగతా 2 లో...

## జనమిలిషియా కమాండర్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి...)

రివార్డును కూడా బీజాపూర్ పోలీసు సూపరింటెండెంట్ ప్రకటించారు. డీఆర్ జీ బీజాపూర్ మరియు సీఆర్ పీఎఫ్ 85 బెటాలియన్ సంయుక్త చర్యలో జిల్లాలో నిర్వహించిన మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ కింద, డి ఆర్ జి బీజాపూర్ సి ఆర్ పీ ఎఫ్ 85 బెటాలియన్ సంయుక్త బృందం మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ సందర్భంగా పెద్దపాల్ హిరామ్ గుండ మధ్య అడవి నుండి ఒక క్రియాశీల మావోయిస్టును పట్టుకుని అరెస్టు చేసారు . మావోయిస్టు శంకర్ కుర్సం 29/07/2025న బీజాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని పెద్దకోర్మ–బోడ్లా పుస్నార్ అడవిలో పోలీసులకు మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్ కౌంటర్ లో పాల్గొన్నాడు. చాలా కాలంగా మావోయిస్టు సంస్థలో చురుకుగా పనిచేస్తున్నాడు అరెస్టయిన మావోయిస్టు ఈ క్రింది తీవ్రమైన సంఘటనలలో పాల్గొన్నాడు అతను డిసెంబర్ 23, 2023న మంకేలి గ్రామంలో చోటు కుర్సం హత్యలో పాల్గొన్నాడు. డిసెంబర్ 25, 2023న గోర్నా–మంకేలి రోడ్డులో జరిగిన ఐ ఈ డి పేలుడు ఘటనలో ఒక డి ఆర్ జి జవాన్ గాయపడ్డాడు. మార్చి 24, 2024న అటల్ ఆవాస్ కాంప్లెక్స్ లో డి ఆర్ జి జవాన్ పై కాల్పులు. 09 ఏప్రిల్ 2025న సింగర్ బహార్ నాలా సమీపంలో ఐ ఈ డి అమర్చి పేలుడు జరిగిన సంఘటన, దీనిలో సి ఆర్ పీ ఎఫ్ 196 బెటాలియన్ కు చెందిన ఒక జవాన్ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించాడు. అరెస్టు చేసిన మావోయిస్టుపై ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం 3,00,000/– రివార్డును ప్రకటించింది . అతని అరెస్టుకు పది వేల రివార్డును కూడా బీజాపూర్ పోలీసు సూపరింటెండెంట్ ప్రకటించారు. కొత్వాలి బీజాపూర్ పోలీస్ స్టేషన్ అధికారులు అరెస్ట్ ఐన మావోయిస్టు పై తదుపరి చట్టపరమైన చర్యలకు గౌరవనీయ న్యాయస్థానం ముందు హాజరుపరిచారు .

## అధికారుల నిర్లక్ష్యానికి... శిథిలమైన బస్టాండ్

(మొదటి పేజీ తరువాయి...)

వందల మంది ప్రజలు మణుగూరు కి ప్రయాణం చేస్తూ ఉంటారు. ఆర్టీసీ బస్సు ఎక్కాలంటే రోడ్డు మీద చెట్ల క్రింద నిలబడి ఉండాల్సి వస్తుంది. ప్రస్తుతం రోడ్డు విస్తరణ లో చాలా షాప్స్, చెట్లు తీసివేస్తే ఆ ఒక్క ఆసరా కుడా లేకుండా పోతుందని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు వర్షాకాలం కావడంతో దూర ప్రాంతాలకు వెళ్లే వాళ్ళు వర్షాలు రావడంతో లగేజ్, తడవడం లతో,పిల్లలతో బస్టాండ్ లేక ఇబ్బంది పడుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ యొక్క బస్టాండ్ మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని కోరుకుంటున్న ప్రజలు.

## విజృంభిస్తున్న వైరల్ ఫీవర్స్...!



(మొదటి పేజీ తరువాయి...)

వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నారని రక్త పరీక్షల్లో నిర్ధారణ అయిందని తెలియజేశారు. వారందరికీ చికిత్స చేసి నీరసం తగ్గేందుకు సెలయిన్ పెట్టడం జరిగినది ఇదేవిధంగా చర్ల మండలంలో వైరల్ ఫీవర్ తో మరికొందరు గురువారం చర్ల సిహెచ్ సి సెంటర్లో చేరడం జరిగినది .ఇదే విషయమై డాక్టర్ సాయి వర్ధన్ మాట్లాడుతూ ప్రతిరోజు 200 నుండి 250 వరకు రోగులు చర్ల సి హెచ్ సి కి వస్తున్నారని వారిలో చాలామంది కి వైరల్ ఫీవర్స్ వస్తున్నాయని అన్నారు .వర్షాకాల సమయంలో సీజనల్ వ్యాధులు పట్ల చర్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటిని నిలువ ఉంచకుండా చూసుకోవాలని,దోమలు రాకుండా దోమతెరలు కట్టుకోవాలని కాచి చల్లార్చిన నీరు త్రాగాలని జ్వరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడం జరిగినది. ఎవరైనా వైరల్ ఫీవర్ తో బాధపడినట్లయితే చర్ల మండలంలో గల సిహెచ్ సి సెంటర్ కి రావాలని ఇక్కడ డాక్టర్లు అందరూ అందుబాటులో ఉన్నారని మందులు కూడా అందుబాటులో ఉన్నాయని రక్త పరీక్షలు కూడా రోజు చేస్తున్నామని ఈ సదుపాయాన్ని చర్ల మండల వాసులు వినియోగించుకోవాలని వైరల్ ఫీవర్ లు విష జ్వరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడం జరిగినది.

# సింగరేణి ఫారెస్ట్ ఫైల్స్ లో అవినీతి ఫోకస్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్ట్ 8, ప్రజాజ్యోతి:** పచ్చదనాన్ని పెంచాల్సినవారే.. పచ్చనోట్ల వేటలో పడడంతో.. సింగరేణి ఫారెస్ట్ విభాగం ఫైల్స్ లలో అవినీతి ఫోకస్ పేచ్చరిల్లిందని ప్రచారం సాగుతోంది. సంస్థలో అంతర్గతంగా నిర్వహించే నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, కటింగ్స్, సరఫరా వంటి ప్రక్రియల్లో లక్షల రూపాయల అవినీతి చోటుచేసుకున్నట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. కటింగ్ లెక్కలలో తారుమారు, మొక్కల సంఖ్యలలో మోసాలు, నాణ్యత లోపాలు, బిల్లులలో అబద్ధపు లెక్కలు చూపిస్తూ ఆ విభాగానికి చెందిన కొందరు అధికారులు అవకతవకలు చేసినట్టు బలంగా వినిపిస్తోంది. ఇందులో ప్రధానంగా గోదావరిఖని, ఇల్లందు, కొత్తగూడెం, శ్రీరాంపురం వంటి ప్రాంతాల్లో పని చేసిన కొందరూ ఫారెస్ట్ అధికారులు గో 'కర్ణ' వేషాలతో సంస్థ నిధులను 'హరి' చేశారని స్పష్టమైన ఆధారాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కొంతమంది అధికారులపై చార్జ్ షీట్లు కూడా సిద్ధమయ్యాయి అని సమాచారం.

### ఫారెస్ట్ విభాగానికి విశిష్ట స్థానం

సింగరేణిలో ఫారెస్ట్ విభాగానికి విశిష్ట స్థానం ఉంది. సంస్థ జరుపుతున్న బొగ్గు తవ్వకాలకు ప్రత్యామ్నాయంగా పర్యావరణ పరిరక్షణ, పునరావాస అభివృద్ధి, గ్రీన్ బెల్ట్ విస్తరణ వంటి కీలక బాధ్యతలు ఈ విభాగం భుజాలపై ఉంటాయి. నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, వాటి సంరక్షణ, కటింగ్స్ వంటి ప్రక్రియలు సింగరేణి పరిధిలో లక్షల ఎకరాల భూభాగాన్ని హరితవనంగా తీర్చిదిద్దడంలో ఈ విభాగం కేంద్ర బిందువుగా పనిచేస్తాయి. ప్రతి ఏటా వేలాది మొక్కలు నాటి వాటిని రక్షించాల్సిన బాధ్యత ఈ విభాగానిదే. పర్యావరణ నియంత్రణ సంస్థల నియమావళిని పాటిస్తూ, సంస్థ పరిరక్షణతోపాటు సమాజానికి పచ్చదనం అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగే ఈ శాఖ.. ఈ ఆరోపణలతో అంతర్గతంగా ఎంత నిబద్ధతతో పని చేస్తుందన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

### విజిల్ బ్లోయర్ సమాచారంతో..

సంస్థలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఈ విభాగానికి.. ఆ శాఖ లో పనిచేసే కొందరి అధికారుల తీరు వల్ల అవినీతి మరకలు అంటుతోంది. హరితవనం, పచ్చదనాలతో వికసించాల్సిన ఈ విభాగం కీర్తి, చీకటి మబ్బుల్లో చిక్కుకుంది. వాస్తవానికి సంస్థ ఆదేశాల మేరకు.. అనుమతి పొందిన, అవసరమైన కటింగ్స్ మాత్రమే చేయాలని నిబంధనలు ఉన్నాయి. కాని వాటిని తుంగలో తొక్కుతూ.. ఆ శాఖ అధికారులు ముందుకు సాగారని సమాచారం. అయితే ఈ అవకతవకల వ్యవహారాన్ని ఓ విజిల్ బ్లోయర్ సోషల్ మీడియా వేదికగా వెలుగులోకి తెచ్చినట్టు తెలుస్తోంది. దీంతో దీనినే ప్రామాణికంగా చెసుకొని విచారణ చెప్పట్టిన.. సంస్థ విజిలెన్స్ అధికారులకి విస్తరబోయే నిజాలు తెలిసినట్టు సమాచారం. ఆ విభాగం లో కొందరు అవినీతి పరులైన అధికారులు.. కాంట్రాక్టు దారులను అడ్డుపెట్టుకొని అనుమతికి మించి అధికంగా కటింగ్ చేయడం, తక్కువ మొక్కలే పెంచినా ఎక్కువ సంఖ్యలో పెంచినట్టు రికార్డులు తారుమారు చేయడం, దానికి అనుగుణంగా భారీ బిల్లులు వేయడం వంటి అంశాలకు పాల్పడినట్టు అధికారుల విచారణలో తేలినట్టు తెలుస్తోంది. దీంతో ఇది కేవలం నిర్వహణ లోపం కాదు.. సంస్థ నిధుల దుర్వినియోగానికి ప్రణాళికాబద్ధంగా సాగిన ప్రయత్నం అన్న అభిప్రాయం అధికార వర్గాల్లో వ్యక్తమవుతోంది. మొక్కల పెంపకం పేరుతో డబ్బుల దోపిడీకి పాల్పడిన వారు ఫారెస్ట్ విభాగ పరిమితిని మించి వ్యవహరించినవారిగా నమోదవుతుండగా, వాటిపై క్రమశిక్షణ చర్యలు, నష్టపరిహార రికవరీలకై యాజమాన్యం ఏమేరా స్పందిస్తుందో వేచి చూడాలి.

# జీపీఎస్ పాఠశాలల్లో ఉద్దీపకం-2 వర్క్ బుక్ నిర్వహణ తప్పనిసరిగా పరిశీలించాలి



(మొదటి పేజీ తరువాయి...)

పీజీహెచ్ఎం, హెచ్ఎంలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఆయన ఆశ్రమ, జీపీఎస్ పాఠశాలల్లో అమలువుతున్న మెనూ, పాఠశాలల్లో జరిగే పరిణామాలపై ఆరాతీశారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులతో పాటు 3,4,5 తరగతులు ప్రైమరీ స్కూల్లో చదివే పిల్లలపై కూడా ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, గత ఏడాది ప్రవేశపెట్టిన ఉద్దీపకం వర్క్ బుక్ల వల్ల విద్యార్థుల విద్యాభ్యాసం కొంతమేర మెరుగుపడిందని, ఈ సారి ప్రవేశపెట్టిన ఉద్దీపకం వర్క్ బుక్–2లో అంశాలు ప్రతి విద్యార్థి అర్థంచేసుకునేలా –ఉపాధ్యాయులు బోధించాలని, నవంబర్ మాసంలో గుర్తింపు పొందిన ఎన్జీవోస్ ద్వారా పిల్లలకు ప్రతిభా పరీక్షలు ప్రవేశపెడతామని, ఈ పరీక్షల ద్వారా పిల్లలు నేర్చుకున్నది, వారి ప్రతిభ ఏ మేరకు ఉందో తెలిసిపోతుందని తెలిపారు. ఉద్దీపకం వర్క్ బుక్ బోధన విషయంలో పర్యవేక్షణ కొరవడిందని తన దృష్టికి వచ్చిందని, వీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తప్పనిసరిగా వార్డెన్లు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ మణెమ్మ, ఏసీఎంవో రమేష్, ఏటీడీవోలు అశోక్కుమార్, చంద్రమోహన్, రాధమ్మ, పీజీహెచ్ఎంలు, హెచ్ఎంలు, డీడీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### ఐటీడీఏ పీవోకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీస్...

భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్కు తన చాంబర్లో భద్రాచలం ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం మాతలు కృష్ణవేణి, భావనలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా రాఖీ కట్టి, జ్ఞాపికను పీవోకు అందజేశారు. పీవోతో పాటు కార్యాలయంలోని ఐటీడీఏ యూనిట్ అధికారులకు రాఖీలు కట్టి జ్ఞాపికలు అందజేశారు. ప్రతి మనిషితో తనలో ఏదైనా ఒక అవగుణం పరమాత్మునికి గిఫ్టుగా అర్పించి రోజుకు ఐదు సార్లు శాంతి అభ్యసనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాహిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం భద్రాచలం బృందం సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు...

భద్రాచలం సబ్కలెక్టర్ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సబ్కలెక్టర్ మ్రినాల్ శ్రేష్టలతో పాటు ఐటీడీఏ పీవో రాహుల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1 నుంచి 7వ తేదీవరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో నిర్వహించి గర్భిణీలకు తల్లిపాల విశిష్టతను వివరించారన్నారు. తల్లిపాలు పుట్టబోయే, పుట్టిన బిడ్డకు ఎంతో ముఖ్యమని, గంటలోపు తప్పనరిసరిగా తల్లిపాలు పట్టించాలని, ఆరునెలల వరకు బిడ్డకు తల్లిపాలు ఎంతో అవసరమన్నారు. ఎమ్మెల్యే తెల్లం, సబ్ కలెక్టర్ లు మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాల్లో గర్భిణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమాలతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యంపై ఐసీడీఎస్ అధికారులు దృష్టి సారించారన్నారు. అనంతరం 15 మంది గర్భిణులకు బాలామృతం అందించి మహిళలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యువో స్వర్ణలత లెనీనా, సీడీపీవో జ్యోతి, సూపర్వైజర్లు అనసూర్య, చంద్రకళ, గర్భిణులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేత



**ఇల్లందు, ఆగస్ట్ 7, ప్రజాజ్యోతి:** సింగరేణి కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికై వై ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల కమిటీ చైర్మన్ జానకి ప్రసాద్ ఆదేశాల మేరకు ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వివిధ గనులు, డిపార్ట్మెంట్లలో గురువారం ఆ సంఘ శ్రేణులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. మెడికల్ అటెండెన్స్ రూల్స్ ను మార్చాలని, జులై 31న జరిగిన మెడికల్ బోర్డులో కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఐఎన్టియుసి భావిస్తుందని, అందువల్ల ఆ బోర్డును రద్దుచేసి తిరిగి నిర్వహించాలని కోరారు. అండర్ గ్రౌండ్ లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్, ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుడి సంవత్సర జీవితంలో మూడు నెలలు ఇన్కమ్ టాక్స్ కట్టడానికే సరిపోతుందని, అందువల్ల కనీసం అధికారుల లాగా పేర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలని పేర్కొన్నారు. సింగరేణిలో రానున్న కొద్ది సంవత్సరాల్లో అనేక భూగర్భగనులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. సేఫ్టీ ట్రైపాడ్ సమావేశాలు గత 18 నెలల నుండి జరగకపోవడం వల్ల రక్షణ విషయంలో వెనుకబడినట్లుగా భావిస్తున్నామని, ఈ మధ్య కాలంలో జరుగుతున్న ప్రమాదలే దీనికి నిదర్శనమని, ఈ ప్రమాదాల నివారణకై వెంటనే సేఫ్టీ ట్రైపాడ్ మీటింగ్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏరియాలో చాలా క్వార్టర్లు శిథిలావస్థకు చేరినందున వెంటనే నూతన క్వార్టర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. నూతన బదిలీ విధానం కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నందున ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. మెరుగైన క్యాడర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమోషన్ పాలసీని తీసుకురావాలని పేర్కొన్నారు. ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని, రిఫరల్ సిస్టంను మార్చాలని, మైన్ యా క్సిడెం ట్ అయినప్పుడు యాక్సిడెంట్ కు గురైన కార్మికుడిని ముందుగా డిస్పెన్సరీకి తీసుకువెళ్లడం తర్వాత ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్ల డం తర్వాత రిఫరల్ చేయడంతో చాలా సమయం వృధా అయి విలువైన ప్రాణాలను కోల్పోతున్నందున ప్రమాదం జరిగిన వెంటనే ఏరియా ఆసుపత్రి నుండే డైరెక్టుగా రిఫరల్ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 35 శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేరుల సమస్యను వెంటనే తీర్చాలని తెలిపారు. వివిధ కారణాల వలన ఉద్యోగాలను కోల్పోయిన డిస్మిస్డ్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని, విజిలెన్స్ విభాగంలో దాదాపు 3700 కేసులు పెండింగ్ లో ఉన్నందున కార్మికులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నందున లోక్ అదాలత్ ను ఏర్పాటు చేసి ఈ కేసులను ఒకేసారి పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాల దృష్ట్యా అన్ని గనులు, విభాగాల్లో ప్రత్యేక టాయిలెట్స్, రెస్ట్ రూమ్ లలో ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరారు. పై సమస్యల పరిష్కారానికి తగు చర్యలను వెంటనే తీసుకొని సింగరేణి కార్మిక లోకానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకుల శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్, మధు కుమార్, జమీల్, గోచికొండ సత్యనారాయణ, కృష్ణమూర్తి, నరేష్, వీరన్న, అన్వర్, యాదగిరి, రఘు, మహేష్, ఐ ఎన్ టి సి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఇట్లు**

**బి. జనక్ ప్రసాద్ సెక్రెటరీ జనరల్**

సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్. ఈరోజు స్థానిక సింగరేణి ఏరియా ఆస్పత్రిలో INTUC యూనియన్ రథ సారధి యూనియన్ సెక్రటరీ జనరల్ శ్రీ B జనక్ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు 14 ముఖ్యమైన డిమాండ్ల సమస్యల వినతి పత్రం ను ఇల్లందు సింగరేణి DY CMO శ్రీ g.v నరసింహ రావు గారి కి మెమొరాండం కాపీ నీ అందచేయడం జరిగింది. ఇచ్చిన లెటర్ లో నీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టాఫ్ పాల్గొన్నారు. యూనియన్ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ, యూనియన్ నాయకులు నరేష్, స్టాఫ్ నర్సులు సౌభాగ్య వేణి, విజయలక్ష్మి , ఉపేందర్, సుష్మా, నవ్య, హనుమంతు, ప్రసాద్ erea మొదలగు వారు పాల్గొన్నారు. అలానే నల్ల బ్యాడ్జిలతో నిరాశ వ్యక్తం చేసినారు.

## భద్రాచలం మొబైల్ కోర్టు శాశ్వత న్యాయమూర్తి నియామకానికి చర్యలు చేపట్టాలి

- ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కు బార్ అసోసియేషన్ వినతి

**భద్రాచలం ,ఆగష్టు 7,ప్రజాజ్యోతి :** గడిచిన రెండు సంవత్సరాలుగా ఇంచార్జి పాలనలో నడుస్తున్న భద్రాచలం సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ (మొబైల్ కోర్టుకు) శాశ్వత న్యాయమూర్తి నియామకానికి చర్యలు తీసుకోవాలని ఏజెన్సీలో ని 28 మండలాలకు సత్వర సివిల్ న్యాయం అందించాలని భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం ఆధ్వర్యంలో న్యాయవాదులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కు వినతిపత్రం అందజేశారు. గత సంవత్సర కాలంగా భర్తీకాని సహాయ ప్రభుత్వ న్యాయవాది పోస్టును భర్తీ చేయాలని, ఎల్టీఆర్ కేసుల పరిష్కారానికి ఏర్పడిన ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (గి సం) భద్రాచలం అధికారి పోస్టు ఖాళీగా ఉండటం వల్ల ఏజెన్సీ ప్రాంతానికి కీలకమైన ఎల్టీఆర్ కేసుల పరిష్కారం మూలకు చేరిందని అటువంటి పోస్టును వెంటనే భర్తీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. భద్రాచలం మొబైల్ కోర్టు దవాలా ఆర్థిక పరిధి 1924 ఏజెన్సీ చట్టాల ప్రకారం గత 100 సంవత్సరాలుగా 5 వేలుగా ఉండగా మైదాన ప్రాంతాల జూనియర్ సివిల్ జడ్జి పరిధిలో సమానంగా 10 లక్షల రూపాయలు కు పెంచాలని సమస్యల పై తో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే వెంకటరావు ను అభ్యర్థించగా సానుకూలంగా స్పందించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు టిడిపి ఉభయ తెలుగు రాష్ట్రాల లీగల్ సెల్ మెంబర్ కొడాలి శ్రీనివాసన్, ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చీమల నరసింహారావు, న్యాయవాదులు ఉలవల సురేష్, బూరం. రామకృష్ణ, కొర్స నరేష్ పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో సమీప భవిష్యత్తులో జరిగే జనరల్ బాడీ సమావేశం ఆమోదం పొంది భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని బార్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.



## హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి



**ఇల్లందు, ఆగస్ట్ 7, ప్రజాజ్యోతి:** రాజ్యాంగం కల్పించిన హక్కులపై గిరిజనులు అవగాహన కలిగి ఉండాలని జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి సూచించారు. గిరిజన హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కోర్టు ఆవరణలో ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ హక్కులను గురించి తెలుసుకోవడం మూలంగా వారు పనిచేసే చోట వివక్షకు, ఆర్థిక అసమానతలకు గురికాకుండా ఉండవచ్చు అన్నారు. తద్వారా ప్రశ్నించే తత్వం వస్తుందని, ముఖ్యంగా మహిళలు శారీరకంగా, లైంగికంగా పడుతున్న ఇబ్బందుల నుండి బయటపడొచ్చు అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను చదివించే ఆర్థిక స్తోమత లేని కారణంగా ఆ పిల్లలు మధ్యలోనే చదువు ఆపివేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహాల్లో సరైన వసతులు లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఆర్థిక స్తోమత లేని కక్షిదారులకు కోర్టు ద్వారా ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామన్నారు. మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో జరిగే అన్యాయాలు, అక్రమాలపై, వసతి గృహాల వసతులపై మీ దృష్టికి వచ్చిన సమస్యలను లేఖ ద్వారా తనకు సమాచారం అందించినట్లయితే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు. అనంతరం కక్షిదారులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొంపల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, న్యాయవాదులు వెంకటనరసయ్య, నారాయణ, వెంకటేశ్వర్లు, కోర్టు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి కాలనీలో ఆరోగ్య శిబిరం



**చర్ల , ఆగష్టు 7(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం చర్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ (కొయ్యూరు) ఆధ్వర్యంలో లక్ష్మీ కాలనీలో ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ ఆరోగ్య శిబిరంలో జ్వరంతో బాధపడుతున్న ముగ్గురికి రక్త పరీక్షలు చేసి సాధారణ జ్వరం గా నిర్ధారణ అవ్వటంతో వైద్యం అందించడం జరిగినది. ఈ ఆరోగ్య శిబిరంలో 47 మంది వైద్య సేవలు పొందడం జరిగినది. ఈ సందర్భగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నది కనుక అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందరూ ఫ్రైడే డ్రైడే పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలు పెరిగే అవకాశం ఉండదు అని .రాత్రి వేళలో నిద్రించేటప్పుడు అందరూ దోమతెరలు వాడాలని తెలియజేశారు. నీటిని వేడి చేసి చల్లార్చి త్రాగాలని ఆహార పదార్థాలు వేడి వేడిగా ఉన్నప్పుడే భుజించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొబైల్ డాక్టర్ సచిన్, ఆర్ బి ఎస్ కే వైద్యురాలు డాక్టర్ స్ఫూర్తి , హెల్త్ సూపర్వైజర్ రామ్ ప్రసాద్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ శిరీష, మొబైల్ నర్సింగ్ ఆఫీసర్ దీక్షిత, హెల్త్ అసిస్టెంట్ స్వరూప రాణి ,ఆర్ బి ఎస్ కే స్టాఫ్ నర్స్ దుర్గ , సార్బి ఎస్ కే ఎన్ ఎం భారతి , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడలి కీ తెలియకుండా కోడలు ఆస్తులను అమ్ముకున్న అత్త మామలు

- భర్త అకాల మరణంతో,పసిబిడ్డతో జీవిస్తున్న మహిళ



**అశ్వాపురం 07/8/2025,ప్రజాజ్యోతి :** భర్త అకాల మరణంతో ఓ మహిళ చంటిబిడ్డతో ఒంటరి జీవితాన్ని కొనసాగిస్తూ తనకు, తన బిడ్డకు న్యాయం చేయాలనీ అత్త, మామలను వేడుకున్న కోడలు ముందుగా వివరాల్లోకి వెళ్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాత నగర్ మండలం జామ్లా తండా గ్రామానికి చెందిన దారావత్ స్వాతి కీ అశ్వాపురం మండలం పిచుకల తండా గ్రామానికి చెందిన బానోత్ శివ కుమార్ తో గత మూడేళ్ళ క్రితం వివాహం జరిగింది.. అయితే ఇటీవలా ఆమె భర్త అకాల మరణం చెందాడు.. కొంతకాలనికే స్వాతి అత్త, మామలతో మనస్పర్థలు ఏర్పడ్డాయి.... దీనితో ఆమె తన కూతుర్ని తీసు కోని తల్లీ ఇంటికి వెళ్ళింది.. ఈ క్రమంలో ఆమె తన కూతురు భవిష్యత్ తో పాటు జీవన భృతి, వైద్య ఖర్చుల కోసం అత్త, మామలను అవసరం మేరకు కొంత డబ్బులను అడిగింది... దానికి వారు నిరాకరించడంతో మండలంలో కొంత మంది పెద్దలను ఆశ్రయించి న్యాయం చేయాలనీ కోరింది... దీనితో పెద్దమనుషులు ఒక నిర్ణయానికి వచ్చి ఆమెకు న్యాయం చేసేలా వ్యవహరించినప్పటికి ఆమె ఒప్పుకోకపోవడంతో న్యాయం కోసం తన అత్త, మామలకు స్థిర, చర ఆస్తులున్నాయని వాటిని నాకు తెలియకుండా అమ్ముకుంటున్నారని, ఆస్తిలో తనకు రావాల్సిన వాటాను తనకు వచ్చేలే చూడండి వేడుకుంటున్న బాధితురాలు

## గ్రామాల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం



**ఇల్లందు, ఆగస్ట్ 7, ప్రజాజ్యోతి:** గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని బిజెపి రాష్ట్ర నాయకులు గుగులోత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. మండలంలోని ఇందిరానగర్ గ్రామపంచాయతీలో గురువారం గడపగడపకు బిజెపి కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లు జరిగాయన్నారు. గ్రామీణ వికాసం కోసం ఎంతో కృషి చేస్తున్న బిజెపి పార్టీ ని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు బట్టు రమేష్, నాయకులు రామచందర్, శ్రీకాంత్, రాజేష్, సందీప్, నరసింహారెడ్డి, వీరన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**ఇల్లందు, ఆగస్ట్ 7, ప్రజాజ్యోతి :**ఇల్లందు పట్టణంలోని మి –సేవ కేంద్రాలను గురువారం అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమికంగా మి–సేవ కేంద్రాలలో నిర్వహణ, శుభ్రత, సాంకేతిక వసతులు, సిబ్బంది ప్రవర్తన, సేవల వేగం వంటి అంశాలను తనిఖీ చేశారు. కేంద్రానికి వచ్చిన ప్రజలు చేస్తున్న దరఖాస్తులు ముఖ్యంగా ఆదాయ ధ్రువపత్రాలు, మౌలిక వృత్తి ధ్రువపత్రాలు, రేషన్ కార్డులు, జనన,మరణ ధ్రువపత్రాలు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులు వాటి స్థితిని వివరంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆ దరఖాస్తులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయని మీసేవ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మి–సేవ ఆపరేటర్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రామాణిక ధరల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక రుసుములు వసూలు చేయరాదని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలను మోసగించకుండా పారదర్శకతతో పనిచేయాలని, ప్రతి వినియోగదారుని పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు సేవలపై అవగాహన కల్పించే విధంగా వివిధ సేవలకు సంబంధించిన రుసుముల వివరాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండటం మాత్రమే కాదని, ప్రజలకు అవి వేగవంతంగా, పారదర్శకంగా, నాణ్యంగా అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మీ–సేవ కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఫిర్యాదులను జాగ్రత్తగా పరిశీలించి, వేగంగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వర రావు, తెలంగాణ గ్రీవెన్స్ అండ్ ట్రాన్సాక్షన్ సిస్టమ్ (టిజిటిఎస్) జిల్లా మేనేజర్లు, మీ సేవా నిర్వహకులు పాల్గొన్నారు.

## 90 మొక్కలు నాటిన శాగంటి





**ఇల్లందు, ఆగస్ట్ 7, ప్రజాజ్యోతి:**ఇల్లందు స్వాతంత్ర సమరయోధుడు, కవి శాగంటి కృష్ణమూర్తి 90వ జన్మదిన పురస్కరించుకొని గురువారం పట్టణంలోని డివైడర్లపై 90 మొక్కలను నాటారు. తన పుట్టినరోజు మొక్కలు నాటడం ఎంతో సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కనగాల పేరయ్య, రవీంద్రనాథ్ ఠాగూర్, నామ సుధాకర్, దుద్దుకూరి సుమంత్, వెంకన్న, శాగంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పీఆర్ అవార్డు అందుకున్న సుఖాని

- సుభానిని అభినందించిన సింగరేణి ని అండ్ ఎండీ బలరాం






**కొత్తగూడెం,ఆగస్టు 7 ప్రజాజ్యోతి :** సింగరేణి సీపీఆర్ఓ గా విధులు నిర్వహిస్తున్న ఎండి, సుభానికి ఉత్తమ ప్రజా సంబంధాల అధికారిగా అవార్డును అందుకున్నారు. 'నేషనల్ పబ్లిక్ రిలేషన్స్‌ఎడ్యుకేషన్ డే ' సంధర్భంగా బుధవారం రాత్రి హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ఈ అవార్డును సుభానికి ప్రధానం చేశారు. సింగరేణిలోని 12 ఏరియాలలో ప్రజా సంబంధాలు పటిష్టంగా నిర్వహిస్తూ సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ కార్మికులను చైతన్యపరచడంలో, సమాజంలో మంచి గుర్తింపు తీసుకు రావడంలో సుభాని సీపీఆర్ హోదాలో తమదైన పాత్రను పోషించారని కొనియాడారు. ముఖ్యంగా కమ్యూనికేషన్ మాధ్యమాలైన కరపత్రాలు, పోస్టర్లు, సోషల్ మీడియాను నడపడంలో, వారం వారం సింగరేణి స్రవంతి వంటి అనేక కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు ఈ అవార్డును అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేశంలోని బొగ్గు పరిశ్రమలలో సింగరేణి ప్రజా సంబంధాలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని, అన్నీ రకాల మాధ్యమాలను సింగరేణి పబ్లిక్ రిలేషన్స్ వినియోగిస్తూ వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ (నిథమ్) డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకటరమణ, పీఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అజిత్ పాఠక్, పబ్లిక్ రిలేషన్స్ వాయిస్ పత్రిక ఎడిటర్ వై. బాబ్జీ, పీఆర్ఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా అవార్డు అందుకున్న సుభానిని సింగరేణి సీ అండ్ ఎండీ సలరాం అభినందించారు. ఇది సింగరేణిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కార్మికులకే కాకుండా ప్రజలకు తెలియజేయడంలో సింగరేణి ప్రజా సంబంధాల శాఖ చేస్తున్న కృషికి లభించిన గుర్తింపు అని ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయికి సింగరేణిని తీసుకువెళ్ళాలనే లక్ష్యాలకు అనుగుణంగా కార్మికులను సన్నద్ధం చేయడంలో ప్రజాసంబంధాల విభాగం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

## అత్యుత్తమ మార్కులు సాధించేలా చదువుకోవాలి



**బూర్గంపహాడ్,ఆగస్టు7(ప్రజా జ్యోతి) :**ప్రతి విద్యార్థి ఇంటర్ లో అత్యుత్తమ మార్కులు సాధించే విధంగా చదువుకోవాలని జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాశాఖ అధికారి హెచ్.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు.అనంతరం విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని సూచించారు.కాంపిటీషన్ పరంగా ఫిజిక్స్ వాలా, క్లాటు, క్లాసులను క్రమం తప్పకుండా ఆన్లైన్లో చూసి నీట్,జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్స్ లో ప్రతిభ కనబరచాలని పలు అంశాలపై సూచనలు చేశారు.అనంతరం కళాశాల రికార్డులను తనిఖీ చేశారు.ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్లు పెరిగినందుకు కృషిచేసిన ప్రిన్సిపాల్ ను,కళాశాల సిబ్బందిని అభినందించారు. విద్యార్థుల యుడిఐఎస్ఈ అపార్ ల లో విద్యార్థుల వివరాలు తప్పులు ఉంటే, సరిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.అధ్యాపకులు ప్రతి విద్యార్థి హాజరుశాతం పెరుగదల గురించి ప్రయత్నం చేయాలని,ఫిజిక్స్ వాలా క్లాట్ క్లాసులను తప్పనిసరిగా నిర్వహించాలని,టైం టేబుల్ ప్రకారం క్లాసులు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. చీన్యా, అధ్యాపక బృందం,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**ఇల్లందు, ఆగస్ట్ 7, ప్రజాజ్యోతి :**79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఇల్లందు ఏరియా జియం వీసం. కృష్ణయ్య సూచించారు. గురువారం జియం కార్యాలయంలో అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఏరియా జియం కార్యాలయంతో పాటు జేకే కాలనీలోని సిఈఆర్ క్లబ్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ వేడుకల్లో జియం చేతుల మీదుగా గనులలో పనిచేస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు సన్మానం, సింగరేణి పాఠశాల విద్యార్థులకు మెరిట్ సత్కారం చేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిదంగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని, ఈ వేడుకలకు ఉద్యోగులు, వారి కుటుంబాలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ యస్ఓ టు జియం జాకీర్ హుస్సేన్, కెఓసి పిఓ గోవింద రావు, ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డీజియం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజియం (సివిల్) రవి కుమార్, డీజీయం (యఫ్ అండ్ ఎ) మధు బాబు, డీజీయం (ఇ అండ్ యం) వర్క్ షాప్ నాగరాజు నాయక్, డీజియం (ఇ అండ్ యం) సిహెచ్పి క్రిస్టఫర్, డివైసియంఓ నరసింహరావు, జెకె ఓసి మేనేజర్ పులిపూర్ణ చందర్, ఉన్నత అధికారులు, ప్రాతినిధ్య సంఘ నాయకులు పాల్గొన్నారు

## సరిహద్దు ప్రాంతంలో గుడుంబా స్థావరాలపై దాడులు

**బూర్గంపహాడ్, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) :**మండల కేంద్రమైన బూర్గంపహాడ్ సరిహద్దు ప్రాంతం కిన్నెరసాని, దోమలవాగు సమీపంలో గుడుంబా తయారీ స్థావరాలపై జంగారెడ్డిగూడెం, ఏలూరు ఎక్సైజ్ అధికారులు గురువారం సంయుక్త దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బెల్లంపానకం డ్రమ్ములు, సారా తయరీ సామాగ్రి స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. గుడుంబా తయారీ అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, తెలంగాణ అధికారులతో కలిసి సంయుక్త దాడులు చేస్తామని, ప్రజలు హానికరమైన గుడుంబా సేవించవద్దని సూచించారు. ఈ దాడుల్లో జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ సీఐ శ్రీనుబాబు, ఏలూరు ఎన్ఫోర్స్మెంట్ సీఐ



ఫణికుమార్, ఈఎస్ టాస్క్ ఫోర్స్ సీఐ సత్యవతితో పాటు ఎస్సైలు, సిబ్బంది, కుక్కునూరు పోలీసులు పాల్గొన్నారు.

# యువత, కళాకారులు, విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పిలుపు

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 7, ప్రజా జ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువత, విద్యార్థులు, కళాకారులు , డిజైనర్లు తమ ప్రతిభను రాష్ట్ర స్థాయిలో చాటుకునే సువర్ణావకాశంగా,తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కార్యాలయం, రాజ్ భవన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నతెలంగాణ – **ఈశాన్య భారత కలయిక:** ఒక సాంకేతిక–సాంస్కృతిక మహోత్సవం సందర్భంగా లోగో డిజైన్,ట్యాగ్ లైన్ రచన, పోస్టర్ రూపకల్పనలపై ఓపెన్ పోటీకి ప్రజల నుండి సృజనాత్మక ఎంట్రీలు కోరుతున్నారని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ గురువారం తెలిపారు.ఈ మహోత్సవం 2025 నవంబర్ 25–27 డిసెంబర్ 2–4 తేదీలలో హైదరాబాద్ లో రెండు దశలుగా నిర్వహించబడుతుందని,ఈ వేడుక ప్రధాన ఉద్దేశం తెలంగాణ ఈశాన్య భారత రాష్ట్రాల మధ్య సాంకే తిక, సాంస్కృతిక పరస్పర మార్పిడికి వేదిక కల్పించడమేనని కలెక్టర్ తెలిపారు.

**పోటీకి సంబం ధించిన వివరాలను తెలుపుతూ**

1. లోగో డిజైన్,2. ట్యాగ్ లైన్ రచన 3. పోస్టర్ రూపకల్పన (A4/A3 సైజులో, డిజిటల్ ఫార్మాట్)ఎంట్రీల సమర్పణ మార్గదర్శకాలు, లోగో_ ఒరిజినల్, స్కేలబుల్ పి ఎన్ జి, ఎడిటబుల్ ఫార్మాట్ (AI/సి డి ఆర్/ పి ఎస్ డి ట్యాగ్ లైన్, ఇంగ్లీషులో, 10 పదాలకు లోపు **పోస్టర్:** 300 డీపీఐ పి ఎన్ జి లేదా పిడిఎఫ్ ఫార్మాట్ సబ్మిట్ చేయుటకు

**ఇమెయిల్:** telangananorth-eastconnect@gmail.com

Subject Line: Entry for Logo/Tagline/Poster – [మీ పేరు]

**చివరి తేదీ:** 15 ఆగస్టు 2025

ఎంట్రీతో పాటు పంపవలసిన వివరాలుపూర్తి పేరు,వయసు, వృత్తి, మొబైల్ నంబర్, ఇమెయిల్, చిరునామా లేదా ఐడి ప్రూఫ్ 50–100పదాల్లో డిజైన్ వెనుక ఉన్న ఆలోచన వివరాలు

**నగదు బహుమతులు**

ఉత్తమ లోగో డిజైన్ – ₹15,000
ఉత్తమ ట్యాగ్ లైన్ – ₹5,000
ఉత్తమ పోస్టర్ డిజైన్ – ₹20,000

**అధికారిక సన్మాన కార్యక్రమం**

ఎంపికైన విజేతలకు రాజ్ భవన్, హైదరాబాద్ లో జరిగే అధికారిక కార్యక్రమంలో ఘన సన్మానం లభిస్తుంది. విజేతల డిజైన్ లు, ట్యాగ్ లైన్లు తెలంగాణ ప్రభుత్వ ప్రచారంలో భాగంగా వినియోగించబడతాయని కలెక్టర్ గారు తెలిపారు.

**ముఖ్య నిబంధనలు**

అన్ని ఎంట్రీలు ఒరిజినల్ గా ఉండాలి. కాపీరైట్ ఉల్లంఘనలు ఉండరాదు అన్నారు,

**ప్లాజియరిజం (నకలు) నిషేధం**

లోగోలో తృతీయ పక్ష ఫోటోలు, ఐకాన్లు వాడకూడదు,

**ఎంపిక ప్రమాణాలు:** సృజనాత్మకత, ఒరిజినాలిటీ, సాంకేతిక నైపుణ్యం, విజువల్ ఆకర్షణ

ఎంపికైన ఎంట్రీలు రాజ్ భవన్ మేధో సంపత్తిగా పరిగణించబడతాయ నీ, ఒక్కరే బహుళ ఎంట్రీలు పంపవచ్చు – అయితే ప్రతి ఎంట్రీని విడిగా పంపాలని తెలిపారు, "ఇలాంటి పోటీలు, ఉత్సవాలు జిల్లాలోని యువతకు తమ సృజనాత్మక ప్రతిభను ప్రదర్శించేందుకు గొప్ప వేదికగా ఉంటుందన్నారు, తెలంగాణ , ఈశాన్య భారత రాష్ట్రాల మధ్య సాంకేతిక, సాంస్కృతిక ఐక్యతను ప్రతిబింబించేలా యువత రూపొందించే డిజైన్లుభవిష్యత్ లో ప్రభుత్వ ప్రచారాల్లో భాగంగా ఉపయోగించబడతాయని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని విద్యాసంస్థలు, కళాశాలలు, కళాకారులు చురుకుగా పాల్గొనాలని,ఈ అవకాశాన్ని వినియోగించుకొని మీ ప్రతిభను రాష్ట్ర స్థాయి లో వెలుగులోకి తీసుకురావాలి" అని తెలిపారు

## అంగన్వాడి కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలు



**టేకులపల్లి,ఆగష్టు07,ప్రజాజ్యోతి :** తల్లిపాల వారోత్సవాలు భాగంగా గంగారం సెక్టార్, గంగారం జిబి లెవెల్ లో సంపత్ నగర్ –2 అంగన్వాడి సెంటర్ గురువారం తల్లి పాలు వారోత్సవం నిర్వహించారు. అనంతరం శ్రీమంతాలు అన్నప్రాసనలు, రక్షాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ కేఎం తార హాజరై సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లులకు తల్లిపాలు వలన కలుగు లాభాలు ముర్రిపాల ప్రాముఖ్యత అలాగే బాల్య వివాహాల వలన నష్టాలు అన్ని విషయాల గురించి తల్లులకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి. లక్ష్మి ,అంగన్వాడీ టీచర్స్ సౌందర్య, సుజాత ,హెల్పర్ శాంత తల్లులు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## నేషనల్ డి వార్మింగ్ డే



**ఆళ్ళపల్లి. ఆగస్టు7. ప్రజాజ్యోతి:** గురువారం ఆళ్ళపల్లి మండల ఆరోగ్య కేంద్రంలో లైన్ డిపార్ట్మెంట్స్ అందరితో కలిసి ఎన్డీడి ప్రోగ్రాం గురించి మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ మరియు ఎడ్యుకేషన్ మరియు హెల్త్ డిపార్ట్మెంట్ పాల్గొనడం జరిగింది ఇందులో భాగంగా నేషనల్ డి వార్మింగ్ డే గా వివరించడం జరిగింది. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కావున నులిపురుగులకు సంబంధించిన నివారణ కు ఆల్బెండజోల్ టాబ్లెట్ వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు అవి ఎలా వేసుకోవాలి? ఎంత డోస్ వేసుకోవాలి ఏ వయసు వారికి ఎంత డోసు ఇవ్వాలి అనేది వివరంగా చెప్పడం జరిగింది అలాగే తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో కూడా పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది డాక్టర్ సంఘమిత్ర డాక్టర్ రేవంత్ హెల్త్ ఎడ్యుకేటర్ టి రమాదేవి హెల్త్ బి సులోచన హెల్త్ సూపర్వైజర్ అసిస్టెంట్ ఎం నరేష్ ఏఎన్ఎం బి సుగుణవతి టి రమణ పి సావిత్రి మెరియు ఆశలు పాల్గొనడం జరిగింది

## అయోధ్య భౌతికకాయానికి బీఆర్ఎస్ నేతల నివాళి



**బూర్గంపహాడ్, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) :** సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జడ్పీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్యచారి గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సారపాక పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీను, బీఆర్ఎస్ నాయకులు బెజ్జంకి కనకాచారి, మోహనరావుతో పాటు సీపీఐ నాయకులు పేరాల శ్రీనివాసరావులు గురువారం ఆయన నివాసానికి వెళ్లి అయోధ్యచారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు.

## ఆగస్టు9ప్రపంచ ఆదివాసి దినోత్సవం జయప్రదం చేయండి

- ఏఈడబ్ల్యూసిపి జిల్లా కార్యదర్శి జోగ. రాంబాబు



**ఆళ్ళపల్లి. ఆగస్టు7. ప్రజాజ్యోతి :** ప్రతి సంవత్సరము ఆగస్టు 9ప్రపంచం ఆదివాసి దినోత్సవం ను గౌరవంగా జరుపుకుంటున్నాం.ఈ సందర్భంగా ఆదివాసుల సాంస్కృతిక విలువలు, జీవనశైలి, మన హక్కులను గుర్తించడమే మన లక్ష్యం. ఈ దినోత్సవాన్ని విజయవంతం గా నిర్వహించెందుకు ప్రతి ఒక్కరూ బాగాస్వాములై.మన గొప్ప చరిత్రను స్మరించుకోవాలి.మన హక్కులు –చట్టాల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి.సంస్కృతి రక్షనే ఆదివాసుల అభివృద్ధి. ఈ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని, విద్యార్థులకు గ్రామస్తులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు ర్యాలీలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలి. ప్రభుత్వం గిరిజనుల హక్కులను పకడ్బందీగా అమలు చేయాలి. పోడు భూముల పంపిణీ, అరణ్య హక్కులు, ఆమోదంగా మార్చుకొని గిరిజనుల భవిష్యత్తుకు బలంగా నిలుద్దాం అని ఆయన పిలుపునిచ్చారు.

## గ్రామపంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కేంద్ర బృందం పర్యటన



**పాల్వంచ(రూరల్),ఆగష్టు 07,ప్రజా జ్యోతి:** పాయకారియానం బైలు గ్రామ పంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కేంద్ర బృందం సభ్యులు కె.జయంత్, ఎస్.రవిచంద్ర (రీసెర్చ్ ఇన్వెస్ట్ గ్రేటర్స్)పర్యటన జరిగింది.గ్రామ పంచాయతీలో ప్రభుత్వ కార్యాలయాలు,గుడి/చర్చి,గ్రామంలో పారిశుద్ధ్యం,చెత్త సేకరణ,నిర్వహణ,మరుగుదొడ్ల వినియోగం,చేతుల పరిశుభ్రత,నీటి సంరక్షణ చర్యల లో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణం పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి,ఎస్ బి ఎం కన్సల్టెంట్ రేవతి, ఎంపీఓ చెన్నకేశవరావు,ఏపీవో పోరండ్ల రంగా,టీ ఏ సైదులు,కార్యదర్శులు మధు,శ్రీనివాస్,బాబురావు,దేవ్ సింగ్,బాబా తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులు సమస్యలపై నల్ల బాధ్యులతో నిరసన

- కెఓసి గనిమేనేజర్ కు ఐఎన్టియుసి వినతి పత్రం అందజేత



**టేకులపల్లి,ఆగష్టు07, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా కెఓసీలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి,నిరసన గని మేనేజర్ శ్రీనివాస్ కు ఐఎన్టియుసి నాయకులు ఆధ్వర్యంలో సమస్యల వినతి పత్రం గురువారం అందజేశారు.వారుమాట్లాడుతూ సింగరేణిలో కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు వారు ఆరోపించారు. కార్మికుల సమస్యల సాధనకై ఐఎన్టి యుసి గతం నుండి పోరాటం చేస్తున్నది.సమస్యల పరిష్కారానికి తగు చర్యల ను వెంటనే తీసుకొని సింగరేణి కార్మికలోకానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విడుదలవారీగా సమస్యల పరిష్కారానికై పోరాటాల వైపు కార్మికులు అడుగులు వేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భూక్య నాగేశ్వరరావు, డివై సెక్రటరీ కోసూరు సత్యనారాయణ,పిట్ సెక్రెటరీ అజ్మీర ఉపేందర్,చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాసు, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ ,ఐఎన్టియు సి యూనియన్ ఇన్చార్జిలు తదితర ఐఎన్టియుసి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాటు సారా పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు



**పినపాక, ఆగష్టు 07 (ప్రజాజ్యోతి):** పినపాక మండలం దుగినేపల్లి గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న నాటుసారాను గురువారం ఎక్సైజ్ సిబ్బంది పట్టుకున్నారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దుగ్నేపల్లి గ్రామంలో వాహన తనిఖీలు నిర్వహించుచుండగా ఒక వ్యక్తి అనుమానాస్ప దంగా రావడం గమనించి, అతనిని ఆపి తనిఖీ చేయగా అతని వద్ద 06 లీటర్ల నాటు సారా పట్టుబడిందన్నారు.. అతనిని విచారించగా అతని పేరు బోడ సురేష్ అని తెలిపాడని, అతనిని అదుపులోకి తీసుకొని నాటు సారా ని, నాటు సారా రవాణా కి ఉపయోగించిన ద్విచక్ర వాహనం ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చూస్తామన్నారు. మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చేసినా, విక్రయించినా మెరియు నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లం, పటిక అమ్మినా, సరఫరా చేసినా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.. కావున ఎవరు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకూడదన్నారు. ఈ తనిఖీలలో ఎస్సై కిషోర్ బాబు, హెడ్ కానిస్టేబుల్ అష్రఫ్ అలీ, కానిస్టేబుల్ లు శ్రీను , ప్రసన్న కుమార్ లు పాల్గొన్నారు.